సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించాలి

జిల్లా వైద్యాధికారి బీవీ రావు

మొయినాబాద్, మే 16 : ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిందేందుకు ప్రతి ఆరోగ్య కార్యకర్త కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి బీవీ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని హైదరాబాద్ –బీజాపూర్ జాతీయ రహదారిపై డెంగీ వ్యాధి నివారణ కోసం ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త క్రమశిక్షణ కలిగి ప్రజలకు ఆరోగ్య పరమైన సేవలను అందించాలని చెప్పారు. డెంగీ వ్యాధి నివారణ కోసం కృషి చేయాలని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రతపై కార్యకర్తలు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డీఐవో–పీవో రాకేశ్, మండల వైద్యాధికారి వాణి, వైద్యాధికారులు రాఘుబాబు, వరలక్ష్మి, శ్రీనివాస్ రావు, ఆరోగ్య సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూను అరికట్టాలి

వికారాబాద్ : డెంగీని అరికట్టడం మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్‌కుమార్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ డీఎంహెచ్‌వో కార్యాలయంలో జోనల్ మలేరియా అధికారి రామ్‌కుమార్ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగీ నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగుపడడంతో డెంగీ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో నిల్వవున్న నీటిని పారబోసేలా చర్యలు చేపట్టాలన్నారు. జోనల్ మలేరియా అధికారి రామ్‌కుమార్ మాట్లాడుతూ డెంగీ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో జీవరాజ్, వైద్యాధికారులు రవీంద్ర యాదవ్, సాయిబాబా, కార్యాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి బీవీ రావు

వికారాబాద్‌లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్యాధికారి పాల్వాన్‌కుమార్, వైద్యాధికారులు

రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

బొంరాస్‌పేట, మే 16 : వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం బొంరాస్‌పేటలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లేబర్లను పెంచుకుని తూకం వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుతం 12 మంది లేబర్ మాత్రమే ఉన్నారని, రేపటి నుంచి 30 మంది లేబర్‌ను పెంచుకుని కొనుగోళ్లలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యం తడవకుండా చూడాలని అవసమైతే టార్పాలిన్లు అవసరమైనన్ని అందజేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. బస్తాలకు ఇబ్బంది లేదని, తూకం చేసిన వెంటనే లారీలతో మిల్లులకు తరలిస్తున్నామని నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్‌రావు, పౌర సరఫరాల మేనేజర్ సుగుణాబాయి, ఐకేపీ సీసీ యాదయ్య, వీవోఏ వెంకటయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తొద్దు

పరిగి టౌన్, మే 16 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు ధాన్యం కేంద్రాన్ని పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణబాయి ఉన్నారు.

ఉపాధి పనులను పకడ్బందీగా నిర్వహించాలి

యాచారంలో నర్సరీ మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్డీవో శ్రీలత, తదితరులు

డీఆర్డీవో శ్రీలత

యాచారం, మే16: జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి శ్రీలత అన్నారు. మండలంలోని చింతపట్ల, మొండిగౌరెల్లి గ్రామాల్లో ఆమె గురువారం పర్యటించారు. చింతపట్ల గ్రామంలో ఉపాధి కూలీలు నిర్వహిస్తున్న పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్వహిస్తున్న తీరుపై ఆమె ఆరాతీసి రికార్డులను పరిశీలించారు. అనంతరం చింతపట్ల గ్రామంతో పాటుగా మొండిగౌరెల్లి, యాచారం గ్రామాల్లో హరితహారం కోసం నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను ఆమె పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా చేపట్టాలన్నారు. రోజువారి రికార్డులను ఫీల్డ్ అసిస్టెంట్లు పక్కాగా పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. రానున్న హరితహారానికి మొక్కలను సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో ఏపీడీ సక్రియా, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఏపీవో లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి, ఈజీఎస్ సిబ్బంది తదితరులున్నారు.

నీటి నిల్వలు తగ్గితే రెండో దశ పంపింగ్

- గతేడాది కంటే అదనంగా 20 ఎంజీడీల నీరందిస్తున్నాం
- ఈ ఏడాది రికార్డు స్థాయిలో రోజూ 580 ఎంజీడీల నీరు
- సెప్టెంబర్ కల్లా సుంకిశాల ప్రాజెక్టును అందుబాటులోకి తెస్తాం
- ఎమర్జెన్సీ పంపింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎండీ సుదర్శన్ రెడ్డి

సిటీబ్యూరో, మే 16(నమస్తే తెలంగాణ): నాగార్జున సాగర్ జలాశయం నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నగరానికి నీటి సరఫరా ప్రక్రియ సజావుగా సాగుతుందని, రాబోయే రోజుల్లో మరింత నీటి నిల్వలు తగ్గితే రెండో దశ పంపింగ్ చేపట్టి నీటి ఎద్దడి లేకుండా చేస్తామని జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నీటి సబ్ మెర్సిబుల్ పంపులను ఏర్పాటు చేసి నీటి సరఫరాకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉన్నతాధికారులతో కలిసి ఎండీ ఎమర్జెన్సీ పంపింగ్ పనులను పరిశీలించారు. జలమండలి పరిధి ఓఆర్ఆర్ వరకు విస్తరించడంతో తాగునీటి సరఫరా కూడా పెరిగిందని చెప్పారు. హైదరాబాద్ మహానగరానికి ఈ వేసవిలో 580 ఎంజీడీల నీటి సరఫరా చేశామని, ఇప్పటి వరకు ఇదే అత్యధిక సరఫరా అని ఎండీ తెలిపారు. వివిధ సోర్స్‌ల నుంచి గతేడాది కంటే 20 ఎంజీడీలు అదనపు నీటిని నగర వాసులకు అందించామన్నారు. అనంతరం ఎండీ సుదర్శన్‌రెడ్డి సుంకిశాల ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు పురోగతిని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. పైపులైన్ పనులను ఎండీ పరిశీలించారు. సివిల్, టన్నెల్, ఎలక్ట్రికల్, పైపులైన్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వీటిలో టన్నెల్, ఎలక్ట్రికల్ పనులు తుది దశకు చేరుకున్నాయని, సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని ఎండీ వివరించారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసి సెప్టెంబర్ వరకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఎండీ అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో డెడ్‌స్టోరేజీలో 25.941 టీఎంసీలు, 510 అడుగుల నీరు ఉన్నంత వరకు వాడుకునే వెసులుబాటు ఉంటుందని, వేసవిలోనూ తాగునీటి ఎద్దడి రాకుండా గతంలో కేసీఆర్ ప్రభుత్వం సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిందన్నారు. సాగర్‌లో జలాలు డెడ్‌స్టోరేజికి పడిపోయినా నగరానికి తాగునీరు అందించవచ్చన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రవి కుమార్, సుదర్శన్, సీజీఎం దశరథ్‌రెడ్డి, జీఎం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ముందు బీసీల లెక్కలు తేల్చండి

ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించండి
బీసీలు ఆర్థికంగా లేరనే సరిగా టికెట్లు ఇవ్వలేదు
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ గౌడ్

ఖైరతాబాద్, మే 16: బీసీల లెక్కలు తేల్చిన తర్వాతే.., స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోందని, కుల గణన, రిజర్వేషన్లను పెంచకుండా ఆ నిర్ణయం తీసుకోవద్దన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో సమగ్ర కులగణన చేపడుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నం.26ను విడుదల చేయడంతో పాటు రూ.150 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం, ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఎన్నికలకు ముందు జారీ చేసిన జీవో నం.26 ప్రకారం, తక్షణమే కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే గ్రామ పంచాయతీ, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే బీసీలు ఆర్థికంగా బలంగా లేరన్న సాకుతో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేదని, రిజర్వేషన్లు పెంచకుండానే ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు తీరని నష్టం జరుగుతుందని, న్యాయపరమైన చిక్కులు ఏర్పడి శాశ్వతంగా దానికి బ్రేకులు పడే ప్రమాదం ఉందన్నారు. ఒకటి, రెండు నెలల్లోనే శాస్త్రీయంగా బీసీల లెక్కలు తీసే అవకాశం ఉందని, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానిక సంస్థల ఊసెత్తవద్దన్నారు. త్వరలోనే కులగణన, రిజర్వేషన్ల పెంపు, స్థానిక సంస్థల ఎన్నికలపై మేధావులు, రిజర్వేషన్ల నిపుణులతో మేధో మథన సమావేశాన్ని ఏర్పాటు చేసి స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తామన్నారు. సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి.మణి మంజరి, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు నగేశ్, సత్యం యాదవ్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ స్పందన అభినందనీయం

తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరి గంగాధర్

సుల్తాన్‌బజార్, మే 16: ఉద్యోగుల న్యాయమైన, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం అభినందనీయమని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరి గంగాధర్ అన్నారు. ఈ మేరకు గురువారం నాంపల్లిలోని నాల్గవ తర గతి కేంద్ర సంఘం భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవ ంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ చెందిన సుమారు వంద మంది ఆంధ్రాలో విధు లు నిర్వహిస్తున్నారని వారిని స్వరాష్ట్రానికి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న డీఏలను త్వరితగతిన మంజూరు చేయాలని అన్నారు. సీనియారిటి, పాలన అనుభవం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోని పదోన్నతులు కల్పించాలని అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ శాఖలలో ఖా ళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్,గౌరవ అధ్యక్షుడు ఖాదర్‌బిన్ హసన్,నాల్గవ తరగతి నగర శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్,కార్యదర్శి జి శ్రీనివాస్,జిల్లా శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ,కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరి గంగాధర్

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

వనస్థలిపురం, మే 16 : బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పాపిరెడ్డి కాలనీ కమాన్ వద్ద రోడ్డు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. కాలనీ ముఖద్వారం వద్ద నిర్మించిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పక్కన మట్టి కుంగిపోయింది. దీంతో అక్కడి నుంచి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో కార్పొరేటర్ గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో డ్రైన్‌ను నిర్మించారని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మట్టి కుంగిపోయిందన్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

స్ట్రామ్ వాటర్ డ్రైన్ చాంబర్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

బీఈ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 16: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని విభాగాల బీఈ (ఏఐసీటీఈ) పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఈ మొదటి, ఏడో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను రెండు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 23వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 25వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 25వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ఇంటిగ్రేటెడ్ కోర్సు పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ప్రొ. రాములు తెలిపారు. ఈ కోర్సు పదో సెమిస్టర్ రెగ్యులర్, ఇంప్రూవ్‌మెంట్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 29వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో వచ్చే నెల 3వ తేదీలోగా చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

'తెలుగు ప్రముఖుల అభిమానిగా..' కవితా సంపుటి ఆవిష్కరణ

రవీంద్రభారతి, మే16 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్దాలి ఉషా గాయత్రి కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం స్వీకరించిన సందర్భంగా ఆత్మీయ సత్కారం, కిన్నెర రఘురామ్ రచించిన తెలుగు ప్రముఖుల అభిమానిగా కవితా సంపుటి ఆవిష్కరణ గురువారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ ప్రభుత్వ సలహాదారుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి తెలుగు 'ప్రముఖుల అభిమానిగా..' కవితా సంపుటిని ఆవిష్కరించి, మద్దాలి ఉషా గాయత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహిత మద్దాలి ఉషాగాయత్రి గొప్ప సాహిత్య కళాకారిణి, ఉషాగాయత్రికి కేంద్ర సంగీత అవార్డు రావడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్త పార్వతీశం, ఆచార్య ఎన్.గోపి, రచయిత్రి శైలజా మిత్ర, టీబీవీ అయ్యవారు, బీవీ.ఎస్.ఎస్ ప్రకాశ్‌రావు, కిన్నెర ప్రధాన కార్యదర్శి రఘురామ్ పాల్గొన్నారు.

సకల వసతులతో పాఠశాలలు సిద్ధం కావాలి

సిటీబ్యూరో, మే 16(నమస్తే తెలంగాణ): పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చేలా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం దృష్ట్యా కలెక్టర్ గురువారం అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లాలో 440 ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, టీఎస్ ఈడబ్ల్యూడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ షఫీ మియా, జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కో ఆర్డినేటర్ రజిత పాల్గొన్నారు.

రైతులు పత్తి సాగుపై దృష్టి సారించాలి

- సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్

హయత్‌నగర్, మే 16 : రైతులు అధిక దిగుబడినిచ్చే పత్తి పంట సాగుపై దృష్టి సారించాలని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్ ఎంహెచ్ అన్నారు. గురువారం హయత్‌నగర్‌లోని కేంద్రీయ పత్తి పరిశోధన సంస్థ నాగ్‌పూర్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి సహకారంతో జిల్లాలోని వ్యవసాయ అధికారులు, పత్తి విత్తన సంస్థలు(రాశి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సీడ్ వర్క్స్)తో సమావేశం నిర్వహించారు. 2024–25లో అధిక సాంద్రత పత్తి సాగు విధానం, దగ్గర అంతరం, పత్తి సాగుపై చర్చించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి ఎస్.గీతారెడ్డి, ప్రత్యేక పత్తి ప్రాజెక్టు నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.విజయకుమార్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.సుజాత, నివేదిత, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పత్తి సంస్థ నిపుణులు, సంబంధిత పత్తి సంస్థల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ సెట్ రిజిస్ట్రేషన్ ఫీజులు తగ్గించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, మే 16: ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించాలని బీఆర్ఎస్వీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి బీఆర్ఎస్వీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెట్ అర్హత పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థుల నుంచి అధిక ఫీజులు చేయడం అన్యాయమన్నారు. జనరల్ కేటగిరీకి రూ.2 వేలు, బీసీలకు రూ.1500, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌లకు రూ.1000 ఫీజు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఎటువంటి ఫెలోషిప్‌లు ఇవ్వకుండా, విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేయాలని భావించడం భావ్యం కాదన్నారు. ఆ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని వాపోయారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో సామాన్య, మధ్య తరగతి, నిరుపేద విద్యార్థులకు సెట్ అర్హత సాధించాలనే కల కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ ఉద్యోగ భర్తీ కోసం సన్నద్ధమవుతూ భారీగా ఖర్చు చేస్తున్న తరుణాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కొంపల్లి నరేశ్, పెద్దమ్మ రమేశ్, శ్రీను నాయక్, కాటం శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

బాలిక కడుపులో నుంచి 3.7 కేజీల కణితి తొలగింపు

బేగంపేట, మే 16: 14 ఏళ్ల బాలిక కడుపులో కుడివైపు మూత్ర పిండానికి అతుక్కుని ఉన్న 3.7 కేజీల కణితిని కిమ్స్ కడల్స్ వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి విజయవంతంగా తొలగించారు. ఈ శస్త్ర చికిత్సలో బాలిక కుడి వైపు మూత్రపిండాన్ని కూడా తొలగించారు. ఆఫ్రికాలోని సొమాలియాకు చెందిన 14 ళ్ల బాలిక తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న పరిస్థితుల్లో అక్కడ సీటీ స్కాన్ నిర్వహించిన తరువాత, అక్కడ వైద్యం అందుబాటులో లేకపోవడంతో భారత్‌కు వెళ్లాలన్న అక్కడి వైద్యుల సూచన మేరకు బాలిక కుటుంబ సభ్యులు సికింద్రాబాద్ కిమ్స్‌కు వచ్చారు. ఇక్కడ చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ లాప్రోస్కోపిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ యోగానంద్, డాక్టర్ అవినాష్‌ల నేతృత్వంలో వైద్యులు శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించి, ఉదర భాగం మొత్తం వ్యాపించి, కుడి వైపు మూత్రపిండానికి అతుక్కుని ఉన్న 3.7 కేజీల కణితిని తొలిగించారు. కణితిని బయోప్సీకి పంపి పరీక్షలు చేయించగా, అది సాధారణ కణితిగా తేలిందని వైద్యులు వివరించడంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్యులకు బాలిక కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

వారిని వీసీలుగా నియమించవద్దు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 16: యూనివర్సిటీలలో అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందిన వారిని వైస్ చాన్స్‌లర్లుగా నియమించకూడదని ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య డిమాండ్ చేశారు. బోధన, పరిపాలనా అనుభవం ఉన్నవారినే వీసీలుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, అంబేద్కర్, జేఎన్టీయూ యూనివర్సిటీలలో కొంతమంది ప్రొఫెసర్లు అర్హత లేకపోయినా అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారని వివరించారు. అటువంటి వారిని రాష్ట్రంలో ఏ యూనివర్సిటీకి వీసీలను నియమించడంలో పరిగణనలోకి తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. వీసీ పదవీ కాలం ముగియకముందే నోటిఫికేషన్ జారీ చేసి, సెర